# మీ జాబులు - మా జవాబులు

1. సంక్రాంతి సంచికలోని శీర్షికలు చాలా బాగున్నాయి. ఆ శీర్షికలకు తగ్గట్టుగా బొమ్మలు కూడా ఉంటే ఇంకా బాగుండేది.

A. నిజమే. కాని ఉన్న పరిమితమైన పరికరములు, సహాయముతో అది సాధ్య పడలేదు. మీ సలహాను తప్పక పరిశీలిస్తాము. ధన్యవాదములు.

2. సంఘమిత్ర పేరు చాలా బాగుంది. ఆ పేరు ఉపయోగించడము వెనుక స్ఫూర్తి ఏమిటి?

A. అశోకుడు కళింగ యుద్ధానంతరము బౌద్ధమతమును స్వీకరించి, దాని వ్యాప్తికి ఎంతగానో తోడ్పడ్డాడు. ఆయన కుమారుడు, కుమార్తెతో సహా ఎంతో మంది బౌద్ధమత ప్రచారానికై బర్మా, శ్రీలంక, ఇండోనేషియా మొదలైన దేశాలకు వెళ్ళారు. అశోకుని కుమార్తె 'సంఘమిత్ర'. అశోకుడు నమ్మిన సిద్ధాంతాన్ని ప్రచారం చెయ్యడానికి ఆయనకు తోడ్పడింది, మేము నమ్మి - ఉడతా భక్తిగా మాతృ భాషను మన తరువాత తరానికి అందించాలని - చేస్తున్న ప్రయత్నానికి మాకు వేదిక అయినది ఈ 'సంఘమిత్ర'. అక్షరాలా A Friend of our society.

3. ఈ పత్రికకు ఆధ్యాత్మిక చింతన కలుగజేసే వ్యాసాలు, ప్రసంగాలు పంపవచ్చా?

A. తప్పకుండా! కానీ వ్యాసకర్తల, ప్రసంగ కర్తల వద్ద ముద్రించడానికి కావలసిన హక్కులు పొంది ఉండాలి. మీరే వ్యాసకర్త లేదా ప్రసంగకర్త అయితే, ఆ విషయమును తెలియబరుస్తూ హామీ పత్రము జతచేస్తే సరిపోతుంది. 'సంఘమిత్ర'పై మీ అభిమానానికి, ఆసక్తికి ధన్యవాదములు. మీరు పంపిన ప్రసంగము లేదా వ్యాసము గురించి మిమ్మల్ని సంప్రదించేందుకు మీ చిరునామా గాని, E-mail address గాని పంపడము మరువకండి.

4. మన పండుగలను మన దేశములోనే మరచిపోతున్న ఈ తరుణములో, మన పండుగలను గురించి - వాటి ప్రాముఖ్యతను గురించి తెలియజేయడము అభినందనీయము. మనము ఆచరించే పద్దతుల వెనుక దాగియున్న ఉపయోగాలను విశ్లేషించడము ముదావహం.

A. మీ అభిమానానికి మా ధన్యవాదములు. మీ అభిమానమే ఈ పత్రికకి ఊపిరి.